# నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# భద్రాద్రి కొత్తగూడెం

శుక్రవారం 15 డిసెంబర్ 2023
FRIDAY, DECEMBER 15, 2023

BHADRADRI KOTHAGUDEM

పేజీలు PAGES : 8




## బాధ్యతలు స్వీకరించిన భట్టి విక్రమార్క

- డిప్యూటీ సీఎం దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం
- తన చాంబర్‌లో ప్రత్యేక పూజలు

2



బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

## కొత్త చాంబర్‌లోకి మంత్రి పొంగులేటి

- అభినందనలు తెలిపిన మంత్రులు, ఎమ్మెల్యేలు

2వ పేజీలో



పదవీ బాధ్యతలు స్వీకరించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

# కొత్త ఓటుకో అవకాశం..

- జనవరి ఒకటో తేదీ వరకు 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు అర్హులు
- సవరణలు, మార్పులు, చేర్పులకు అవకాశం కల్పించిన ఎన్నికల సంఘం
- ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు
- ఫిబ్రవరి 8న ఓటర్ల తుది జాబితా విడుదల

### 20వ తేదీ నుంచి దరఖాస్తుల స్వీకరణ

కొత్త ఓటరుగా నమోదు చేసుకునేందుకు కేంద్ర ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించింది. 1 జనవరి 2024 వరకు 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని, మార్పులు, చేర్పులు, తప్పొప్పులు సరి చేసుకోవాలని సూచించింది. ఈ నెల 20వ తేదీ నుంచి ఈ ప్రక్రియను ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేసింది. జనవరి 5వ తేదీ వరకు కొత్త దరఖాస్తులను పరిశీలించి.. 6న ముసాయిదా ప్రకటించి అభ్యంతరాలను స్వీకరిస్తారు. తుది జాబితాను జిల్లా ఎన్నికల సంఘం అధికారులు ఫిబ్రవరి 8న అధికారికంగా ప్రకటించనున్నారు.

*- భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 14 (నమస్తే తెలంగాణ)/సారపాక*



-మధ్య పేజీలో..

# కూర్మావతారంలో రాములోరు

- వైభవంగా సాగుతున్న ఏకాదశి అధ్యయనోత్సవాలు
- స్వామివారిని దర్శించి మురిసిపోయిన భక్తజనం
- నేడు వరాహావతారంలో దర్శనమివ్వనున్న రామయ్య



కూర్మావతారంలో భక్తులకు దర్శనమిస్తున్న కోదండరాముడు

భద్రాచలం సీతారామచంద్రస్వామి దివ్యక్షేత్రంలో ముక్కోటి ఏకాదశి అధ్యయనోత్సవాలు గురువారం రెండో రోజుకు చేరాయి. భద్రాద్రి రామయ్య కూర్మావతారంలో దర్శనమివ్వగా.. స్వామివారిని చూసి భక్తులు మురిసిపోయారు. పూజా కార్యక్రమాల అనంతరం తిరువీధి సేవకు పల్లకిలో వస్తున్న స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పోటీపడ్డారు.

– భద్రాచలం, డిసెంబర్ 14

-మధ్య పేజీలో..

## ఆపద్బాంధవులు

ఒక్కడితో మొదలై 262 మందికి చేరిన రక్తదాతలు

- ఒక్క ఫోన్‌కాల్‌తో క్షణాల్లో బాధితుల చెంతకు..
- ఇప్పటికే 1,100 మందికి పైగా రక్తదానం

మధ్య పేజీలో..



క్రీడాజ్యోతిని వెలిగిస్తున్న క్రీడాకారులు, విద్యార్థులు

## అంబరాన్నంటిన నవభారత్ క్రీడా సంబురం

- ఆటలను ప్రారంభించిన భద్రాద్రి కలెక్టర్ ప్రియాంక అల
- 15 క్రీడాంశాల్లో క్రీడాకారులకు పోటీలు
- ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు, మార్చ్‌ఫాస్ట్

-మధ్య పేజీలో..